క్లుప్తంగా

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న విద్యుత్ శాఖ ఎస్ఈ సుధీర్‌కుమార్ తదితరులు

భువనగిరిటౌన్: తెలంగాణ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ 2025 క్యాలెండర్‌ను విద్యుత్ శాఖ ఎస్ఈ సుధీర్‌కుమార్ సోమవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో కాంట్రాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు బైరపాక ఇస్సాక్, పాకాల, రాజు, ఐలయ్య, లాలూ, రాజు, నవీనరెడ్డి ఉన్నారు.

కనీస వేతనాలు అమలుచేయాలి

భువనగిరిటౌన్: మిషన్ భగీరథ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మిషన్ భగీరథ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు శ్రీను, సంపత్ కుమార్ ,ప్రసాద్ సురేష్, మహేష్, జంగయ్య, కుమారస్వామి, జంగయ్య పాల్గొన్నారు.

అండర్ పాస్ నిర్మించాలని దీక్ష

భువనగిరిటౌన్ : భువనగిరి పట్టణ పరిధిలోని ప్రభుత్వ ఐటీఐ కాలేజీ వద్ద అండర్‌పాస్ నిర్మించి ప్రజల ప్రాణాలను కాపాడాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ డిమాండ్ చేశారు. సోమవారం సీపీఎం మండల కమిటీ, పెంచికలపహాడ్, రామకష్టాపురం గ్రామ శాఖల ఆధ్వర్యంలో అండర్ పాస్ నిర్మాణం చేపట్టాలని ఐటీఐ కాలేజీ వద్ద దీక్ష చేపట్టారు. దీక్షలో నాయకులు దయ్యాల నర్సింహ, పల్లెర్ల అంజయ్య, సిలువేరు ఎల్లయ్య, మందడి సిద్ధారెడ్డి, కొండాపురం యాదగిరి, సుబ్బురు పోషయ్య, చింతల జమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

భువనగిరిటౌన్: భువనగిరి పట్టణంలోని బొమ్మాయిపల్లి అండర్ పాస్ నుంచి హైదరాబాద్ చౌరస్తా వరకు ఎల్‌టీటవర్స్ మీదికి లైన్ షిఫ్టింగ్ వర్క్ చేస్తున్న నేపథ్యంలో మంగళవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు అధికారులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పట్టణంలోని సాయి కన్వెన్షన్, హౌసింగ్ బోర్డ్ కాలనీ, వైఎస్సార్ గార్డెన్ బ్యాక్ సైడ్, మెయిన్ రోడ్డు కి ఇరువైపులా హైదరాబాద్ చౌరస్తా వరకు, జలీల్ పుర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని తెలిపారు.

గ్రామసభల్లోనే లబ్ధిదారులను ఎంపిక చేయాలని వినతి

భువనగిరిటౌన్: రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను ఇందిరమ్మ గ్రామ కమిటీల ద్వారా కాకుండా గ్రామసభల ద్వారానే ఎంపిక చేయాలని కోరుతూ సీపీఎం గ్రామశాఖ ఆధ్వర్యంలో సోమవారం అనాజీపురం గ్రామ పంచాయతీ కార్యదర్శి స్వాతి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు ఏదునూరి మల్లేష్,గునుగుంట్ల శ్రీనివాస్,మరియు పిట్టల వెంకటేష్, అందె లక్ష్మయ్య, జహంగీర్, కుంచం లక్ష్మయ్య,ఐలయ్య పాల్గొన్నారు

వార్డు కమిటీల ద్వారా ఎంపిక చేయాలి

ఆలేరురూరల్ : ఇందిరమ్మ కమిటీల ద్వారా కాకుండా వార్డు సభ్యుల ద్వారా ప్రజల సమక్షంలో ఇందిరమ్మ లబ్ధిదారులను ఎంపిక చేయాలని సీపీఐ పట్టణ అధ్యక్షుడు ఎంఏ ఇక్బాల్ డిమాండ్ చేశారు. సోమవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పట్టణ కమిటీ సమావశంలో ఆయన మాట్లాడారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలన్నారు. సమావేశంలో మోరిగాడి రమేష్, ముప్పిడి యాదగిరి, గణేష్, కాసుల నరేష్, రాజేష్, నవీన్, వెంకటేష్ పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలపై నిరంతర పోరు

ఆలేరురూరల్: విద్యారంగ సమస్యలపై ఎస్ఎఫ్ఐ అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తుందని ఆ సంఘం మండల కార్యదర్శి కాసుల నరేష్ పేర్కొన్నారు. సోమవారం ఆలేరులోని ఎస్ఆర్ జూనియర్ కళాశాలలో సంఘం ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించి జెండా ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో భువనగిరి గణేష్, మాదాని నవీన్, కంతి విక్రమ్, రాజ్‌కుమార్, ప్రియాంక, సింధు, ప్రవళిక, వెంకటేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి

సంస్థాన్ నారాయణపురం: సంస్థాన్ నారాయణపురంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కృష్ణకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు బచ్చనగోని గాలయ్య, చిలువేరు అంజయ్య, కలకొండ సంజీవ, వీరమళ్ల యాదయ్య, పల్లె మల్లారెడ్డి, సింగపంగ మల్లయ్య, పందుల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

మెనూ పక్కాగా అమలు చేయాలి

- విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి
- జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లను సందర్శించిన అధికారులు
- 'మధ్యాహ్న' పథకం అమలుపై ఆరా
- విద్యార్థులతో సహపంక్తి భోజనాలు

భూదాన్‌పోచంపల్లి: ప్రభుత్వం ప్రకటించిన కొత్త మెనూను తప్పకుండా పాటించి, విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని అధికారులు మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులను ఆదేశించారు. కలెక్టర్ హనుమంతరావు ఆదేశాల మేరకు ఆయా మండలాల అధికారులు ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లను సోమవారం సందర్శించారు. మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో మాట్లాడి ఏజెన్సీ నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. భూదాన్‌పోచంపల్లిలోని్రదంలోని ప్రాథమిక పాఠశాలతో పాటు పద్మానగర్ ప్రాథమిక పాఠశాలను సోమవారం వెంకటేశ్వరనాయక్, ఎంఈఓ ప్రభాకర్ వేర్వేరుగా సందర్శించారు. అక్కడ విద్యార్థులకు వండిపెడుతున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం భోజనం రుచి చూసి సంతృప్తిని వ్యక్తం చేశారు.

గుండాల : విద్యార్థులకు మెనూ సక్రమంగా అందించాలని జిల్లా విద్యాశాఖ మొబిలైజేషన్ అధికారి పెసర లింగారెడ్డి ఆదేశించారు. సోమవారం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌ను తనిఖీ చేసి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. వంట సామగ్రి, కూరగాయలను తనిఖీ చేశారు. శుభ్రతతో విద్యార్థులకు వంటలు చేయాలని మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులకు సూచించారు. ఆయన వెంట ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ రమేష్‌కుమార్, ప్రభాకర్ తదితరులున్నారు.

పాఠశాలలు, హాస్టళ్ల సందర్శన

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని పాఠశాలలు, హాస్టళ్లను సోమవారం మండల ప్రత్యేక అధికారి రాజారామ్, ఎంపీడీఓ రాములు నాయక్, మండల వైద్యాధికారి వంశీకృష్ణ సందర్శించారు. మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును



గుండాల: మోడల్ స్కూల్‌లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న అధికారి లింగారెడ్డి



వంగపల్లి జెడ్పీహెచ్ఎస్‌లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీఓ

పరిశీలించారు. నాణ్యతపై వంట ఏజెన్సీ నిర్వాహకులతో మాట్లాడారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. వారి వెంట అధికారులు ఎలిమినేటి లోకేశ్వర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు ఉన్నారు.

వలిగొండ : విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని వివిధ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని మండల స్థాయి అధికారులు పరిశీలించారు. అరూరు జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని తహసీల్దార్ పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్, పాలడుగు ప్రాథమికోన్నత పాఠశాలను ఎంపీఓ పైళ్ల జనార్దన్‌రెడ్డి సోమవారం సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. వంటగది, వంట సామగ్రి నాణ్యత, మెనూ ప్రకారం భోజనం అమలు తీరును అడిగి తెలుసుకున్నారు.

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని వంగపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నం భోజనాన్ని ఎంపీడీవో నవీన్ కుమార్, మల్లాపురం గ్రామంలో మండల వ్యవసాయాధికారిణి సుధారాణి వేర్వేరుగా సోమవారం



ఆత్మకూరు(ఎం): విద్యార్థులతో మాట్లాడుతున్న మండల ప్రత్యేక అధికారి రాజారామ్



మోత్కూరు హైస్కూల్‌లో విద్యార్థులతో మాట్లాడుతున్న శ్రీకాంత్



పోచంపల్లిలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరనాయక్

పరిశీలించారు. విద్యార్థులతో కలసి భోజనాలు చేశారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందజేయాలన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి

అడ్డగూడూరు : మండలంలోని వివిధ పాఠశాలల్లో సోమవారం అధికారులు మధ్యాహ్న భోజనాలను పరిశీలించారు. సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాలను ఎంపీడీఓ శంకరయ్య సందర్శించి పథకం అమలు తీరును అడిగితెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీఓ ప్రేమలత దేవేందర్, మండల విద్యాధికారిణి సబిత తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

రాజాపేట : మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో సోమవారం ప్రభుత్వ ఆస్పత్రి ఆధ్వర్యంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారి శ్యాం సుందర్ విద్యార్థుల మధ్యాహ్న భోజనం, వైద్య పరీక్షలు వంటి అంశాలను పరిశీలించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సుధాకర్, వైస్ ప్రిన్సిపాల్ రాజు పాల్గొన్నారు.

సంస్కృత పాఠశాలలో..

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట పట్టణంలోని సంస్కృత పాఠశాల, బాలుర వసతి గృహంలో సోమవారం వైద్య, రక్త పరీక్షలు నిర్వహించారు.



యాదగిరిగుట్ట సంస్కృత పాఠశాలలో విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

సాంస్కృతిక పాఠశాలలో 59మంది విద్యార్థులకు పరీక్షలు చేయగా, 6 మందికి చర్మ వ్యాధి, ముగ్గురికి చెవి సమస్య, ఒక్కరికి జన్యు అలెర్జీ వ్యాధి, ఇద్దరికి గ్రోత్ డిజార్డర్, ఒకరికి గుండె జబ్బులు, ఇద్దరికి శ్వాసకోస సమస్యలను గుర్తించారు. బాలుర వసతి గృహంలో 25 మందికి పరీక్షలు చేసి ఒకరికి చర్మ, మరొకరికి కంటి, ఇంకొకరికి శ్వాస కోశ సంబంధిత వ్యాధులు ఉన్నట్లు గుర్తించామని వైద్యులు తెలిపారు.

ఆదర్శ పాఠశాలలో..

వలిగొండ : మండలంలోని లోతుకుంటలో గల ఆదర్శ పాఠశాల హాస్టల్ విద్యార్థినులకు వేముల కొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారి ఆధ్వర్యంలో సోమవారం వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్లు ప్రసిద్ధు, ఉమామహేశ్వరి, వేణుమాధవి, అరహత్ పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి

సాక్షి ఎఫెక్ట్..

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని డబుల్ బెడ్ రూం ఇళ్ల సముదాయంలో మౌలిక వసతులు కల్పించడానికి కృషి చేస్తానని ఎంపీడీఓ రాములు నాయక్ తెలిపారు. మండల కేంద్రంలోని డబుల్ బెడ్ రూం ఇళ్లలో నెలకొన్న సమస్యలపై ఈ నెల 29న 'ఇళ్లు ఇచ్చారు..వసతులు మరిచారు' అనే శీర్షికతో 'సాక్షి'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ఇందులో భాగంగా ఎంపీడీఓ రాములు నాయక్ సోమవారం డబుల్ బెడ్ రూం ఇళ్లను సందర్శించి లబ్ధిదారులతో మాట్లాడారు. డబుల్ బెడ్ రూం ఇళ్ల వద్దకు కనీసం చెత్త సేకరణకు గ్రామ పంచాయతీ ట్రాక్టర్ కూడా రావడం లేదని లబ్ధిదారులు ఆయనకు వివరించారు.



లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఎంపీడీఓ రాములు

జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక



నవదీప్



చందన

బొమ్మలరామారం : మండలంలోని జలాల్‌పూర్ జెడ్పీ హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు గజ్జెల్లి నవదీప్, జాగిల్లపురం చందన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్-17 సాఫ్ట్ బాల్ క్రీడలో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.వీరు జనవరి 5నుంచి 9వ తేదీ వరకు మహారాష్ట్రలో జరుగనున్న జాతీయ స్థాయి సాఫ్ట్ బాల్ పోటీల్లో పాల్గొంటారని పీడీ వీరేశం తెలిపారు.

భూగర్భ జలాల పరిరక్షణ అందరి బాధ్యత



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ గంగాధర్

బొమ్మలరామారం : భావి తరాలకు భూగర్భ జలాలు కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని అదనపు కలెక్టర్ గంగాధర్ అన్నారు. మండలంలోని మల్యాల రైతు వేదికలో సోమవారం భూ గర్భ జలాల లభ్యత, వినియోగం అనే అంశంపై జరిగిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. యాదగిరిగుట్ట మండలం సాదువెల్లి గ్రామానికి చెందిన ముగ్దం మల్లేష్,కాటం రాములు వాల్టా చట్టం పరిధిలో అనుమతి తీసుకుని ఒడిసిపట్టుకునే విధంగా రీచార్జ్ కట్టడాలు నిర్మించుకున్నందుకు వారిని అభినందించి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గ్రౌండ్ వాటర్ డీడీ జ్యోతి కుమార్, జిల్లా ఉద్యానవన అధికారి సుభాషిని, డీఏఓ గోపాల్, అదనపు డీఆర్‌డీఓ సురేష్,తహసీల్దారు శ్రీనివాస్ రావు, ఎంపీడీఓ రాజా త్రివిక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

చేనేత రుణమాఫీ అమలు చేయాలి

భూదాన్‌పోచంపల్లి : చేనేత రుణమాఫీ పథకాన్ని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని తెలంగాణ చేనేత జన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు చింతకింది రమేష్ కోరారు. సోమవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన భవనంలో తెలంగాణ రాష్ట్ర చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో 'చేనేత సమస్యలు- ఉద్యమ కార్యాచరణ' పై నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో పోచంపల్లికి చెందిన రమేష్‌తో పాటు పలువురు చేనేత నాయకులు పాల్గొని సమస్యలను వినిపించారు. సమావేశంలో చేనేత జన సమాఖ్య జిల్లా అధ్యక్షుడు కర్నాటి పురుషోత్తం ,ప్రధానకార్యదర్శి ఆటిపాముల మహేందర్, సభ్యులు గజ్జెల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రమేశ్

పరిశ్రమను రద్దు చేసే వరకు ఉద్యమిస్తాం




రామన్నపేటలో సమావేశమైన నాయకులు

రామన్నపేట : రామన్నపేటలో సిమెంట్ పరిశ్రమ ఏర్పాటు ప్రతిపాదనను రద్దు చేసే వరకు ఉద్యమిస్తామని పర్యావరణ పరిరక్షణ వేదిక మండల కన్వీనర్ జెల్లెల పెంటయ్య, కో కన్వీనర్ ఎండీ రెహాన్ స్పష్టం చేశారు. సోమవారం జరిగిన వేదిక సమావేశంలో మాట్లాడారు. పరిశ్రమ ఏర్పాటు ప్రతిపాదనను రద్దు చేయకుండా అభివృద్ధి పనులు చేస్తీమంటే ఊరుకోమన్నారు. సమావేశంలో నాయకులు గోదాసు పృథ్వీరాజ్, రమేష్ తదితరులున్నారు.

మోదీ హయాంలోనే ఆర్థిక ప్రగతి

భూదాన్‌పోచంపల్లి: మోదీ హయాంలోనే దేశం అన్ని రంగాల్లో ఆర్థిక ప్రగతి సాధించిందని బీజేపీ కిసాన్‌మోర్చా రాష్ట్ర ప్రధానకార్యదర్శి పడమటి జగన్మోహన్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని శివారెడ్డిగూడెంలో 192,193 నూతన బూత్ కమిటీ అధ్యక్షులుగా దొంతలమోని భగవాన్, పాటి శ్రీనివాస్‌రెడ్డిని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుర్కంటి రంగారెడ్డి, మేకల చొక్కారెడ్డి, పల్లెకాడి బస్వయ్య, సీత లక్ష్మయ్య, మేకల రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.



నియామకపత్రం అందజేస్తున్న జగన్మోహన్‌రెడ్డి

ప్రభుత్వ బెనిఫిట్స్ అందించరూ..

- సీఎం రేవంత్‌రెడ్డికి లెఫ్టినెంట్ కల్నల్ వినయ్‌భానురెడ్డి కుటుంబ సభ్యుల వినతి

బొమ్మలరామారం : ప్రభుత్వం తరఫున రావాల్సిన బెనిఫిట్స్ అందించాలని కోరుతూ మంత్రి కోమటి రెడ్డి వెంకట్‌రెడ్డి సహకారంతో ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తదితరులతో కలిసి బొమ్మలరామారానికి చెందిన లెఫ్టినెంట్ కల్నల్ వినయ్‌భానురెడ్డి కుటుంబ సభ్యులు సోమవారం హైదరబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. లెఫ్టినెంట్ కల్నల్ ఉప్పల వినయ్‌భానురెడ్డి 2023వ సంవత్సరంలో అరుణాచల్ ప్రదేశ్‌లో జరిగిన హెలిక్యాప్టర్ ప్రమాదంలో మృతిచెందారు. సూర్యాపేట్‌కు చెందిన కల్నల్ సంతోష్‌బాబు కుటుంబానికి అందించిన చేయూత మాదిరిగానే గ్రూప్ -1 ఉద్యోగంతో పాటు ఎక్స్‌గ్రేషియా, ఇంటి స్థలం అందజేయాలని వినయ్‌భాను రెడ్డి భార్య మేజర్ స్పందనారెడ్డి వినతిపత్రంతో కోరారు. ఆమె వెంట తండ్రి నర్సింహారెడ్డి ఉన్నారు.



సీఎంకు వినతిపత్రం అందజేస్తున్న లెఫ్టినెంట్ కల్నల్ వినయ్‌భాను రెడ్డి కుటుంబ సభ్యులు

జనవరి 6న భైరవపురిలో సువాసినీ పూజ

దిల్‌సుఖ్‌నగర్: కుర్తాళం పీఠాధిపతులు జగద్గురు శ్రీ సిద్ధేశ్వరానంద భారతీ మహాస్వామి దివ్య సమక్షంలో, శ్రీ శక్తి పీఠాధీశ్వరి మాతాజీ శ్రీ రమ్యానంద భారతీ స్వామి వారి ఆధ్వర్యంలో జనవరి 6న బీబీనగర్ సమీపంలోని మగ్దూంపల్లి- భైరవపురిలో 2వేల మంది మహిళలతో ద్విసహస్ర సువాసినీ పూజ నిర్వహిస్తున్నట్లు ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచనకర్త అనంత లక్ష్మి పేర్కొన్నారు. సోమవారం ఆమె సువాసినీ పూజలకు సంబంధించిన కరపత్రాన్ని దిల్‌సుఖ్‌నగర్‌లోని ఆర్‌కేపురం ప్రత్యంగిరా దేవాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీ మన్యానంద భారతిస్వామి మాతాజీ కొన్నేళ్లుగా ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో అనేకచోట్ల సువాసినీ పూజలు నిర్వహించారని తెలిపారు. లోక కల్యాణంతో పాటు మహిళలకు నిత్య సుమంగళి యోగం, ఐశ్వర్యాభివృద్ధిని కాంక్షిస్తూ ఈ సువాసినీ పూజలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పూజలో 2 వేల మంది మహిళలతో ఏకసమయ పూజ, కోటి లలితా సహస్రనామ పారాయణం ఉంటుందన్నారు. దేవాలయ నిర్వాహకులు మునిపల్లె సువర్ణలత మాట్లాడుతూ జనవరి 6న ఉదయం 9.00 గంటలకు పూజ ప్రారంభమవుతుందని, రిజిస్టర్ చేసుకున్న వారికి పూజలో పాల్గొనే అవకాశం లభిస్తుందని చెప్పారు. వివరాలకు 7997990023, 8858853690 నంబర్లలో సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు సువర్ణలత, అరుణ, హేమ, రాజ్యలక్ష్మి, పద్మ, శ్రీదేవి, దివ్య, సంజన, ప్రశాంతి, మల్లిక పాల్గొన్నారు.



సువాసినీ పూజ కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ప్రవచనకర్త అనంత లక్ష్మి తదితరులు

స్వర్ణతాపడం విరాళాల లెక్కలు తేల్చాలి



సమావేశంలో మాట్లాడుతున్న కర్రె వెంకటయ్య

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహ స్వామివారి దివ్య విమానగోపురం స్వర్ణతాపడానికి గత ప్రభుత్వ హయాంతో పాటు ప్రస్తుతం సేకరించిన విరాళాలపై పారదర్శకంగా లెక్కలు చెప్పాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య డిమాండ్ చేశారు. యాదగిరిగుట్టలోని బీఆర్ఎస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సుమారు 125 కేజీల బంగారంతో విమానగోపురాన్ని స్వర్ణ మయం చేయాలని కేసీఆర్ సంకల్పించారని తెలిపారు. ఇందులో ప్రజలను భాగస్వామ్యం చేయాలని కేసీఆర్ సంకల్పించారని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నదని తెలిపారు. కేవలం 60 కేజీలకు కుదించడంతోపాటు దేవస్థాన హుండీ నుంచి బంగారం సేకరించడం సరైంది కాదన్నారు. ఆలయ పునః నిర్మాణంలో భాగంగా కేసీఆర్ బంగారు తాపడం పనులకు చేసిన ప్రకటనతో గతంలోనే దాదాపుగా 60 కిలోల కంటే ఎక్కువ బంగారం సమకూరిందన్నారు. సేకరించిన బంగారం ఎక్కడ పోయిందో ఆలయ ఈఓ వివరణ ఇవ్వాలన్నారు. దాతల ద్వారా సేకరించిన బంగారం, నగదు, డీడీలపై ఈఓ శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఏఎంసీ మాజీ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్, పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి, సీనియర్ నాయకులు మిట్ట వెంకటయ్య, కసావు శ్రీనివాస్, గుండ్లపల్లి వెంకటేష్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

చావడానికైనా సిద్ధమే.. భూములు వదులుకోం

- ఎంపీ ఈటల రాజేందర్‌ను కలిసిన ట్రిపుల్‌ఆర్ భూ నిర్వాసితులు

చౌటుప్పల్ : చావడానికైనా సిద్ధమే కాని రోడ్డు కోసం తమ భూములను వదులుకోబోమని ట్రిపుల్‌ఆర్ భూ నిర్వాసితులు తేల్చి చెప్పారు. భూనిర్వాసితులు సోమవారం ఎంపీ ఈటల రాజేందర్‌ను హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి గోడు వెళ్లబోసుకున్నారు. యాదాద్రి జిల్లాలో రైతులు అధికారులకు పాస్‌పుస్తకాలు అప్పగించలేదని, కనీసం తమ పేర్లు కూడా నమోదు చేసుకోలేదని తెలిపారు. కొంత మంది ప్రయోజనాల కోసం రూపొందించిన అలైన్‌మెంట్‌ను మార్చాలని డిమాండ్ చేశారు. నిర్వాసితులకు బీజేపీ అండగా ఉంటుందని, దీనిపై మరోసారి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కలిసి చర్చిస్తామని ఎంపీ వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నిర్వాసితుల సంఘం కన్వీనర్, స్థానిక సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, ప్రతినిధులు గుజ్జుల సురేందర్‌రెడ్డి, మారుపాక రామలింగం, దబ్బటి రాములు, సందగళ్ల మల్లేష్‌గౌడ్, జాల వెంకటేష్, జాల శ్రీశైలం, బొమ్మిరెడ్డి ఉపేందర్‌రెడ్డి, జాల నర్సింహ, జాల అంజయ్య, ఏసిరెడ్డి దామోదర్‌రెడ్డి, పంకర్ల యాదయ్య, వల్లూరి బోవయ్య, జోసెఫ్, శ్రీనివాస్, కనకరాజు తదితరులు ఉన్నారు.



ఎంపీ ఈటల రాజేందర్‌తో ట్రిపుల్‌ఆర్ భూ నిర్వాసితులు

సంక్షిప్త సమాచారం

స్వర్ణ తాపడానికి విరాళం

యాదగిరిగుట్ట : యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆలయ విమాన గోపురానికి స్వర్ణతాపడం కోసం మహారాష్ట్రలోని అమరావతికి చెందిన రాఘవాచార్యలక్ష్మీదేవి దంపతులు, కొడుమగుళ్ల దామోదర్ ఆచార్యులు రూ.2,54,348 విరాళ అందజేశారు. ఈ మొత్తాన్ని డీడీ రూపంలో సోమవారం దేవస్థానం ఈఓ భాస్కర్‌రావుకు అందజేశారు.

ప్రశాంతంగా వేడుకలు జరుపుకోవాలి

భూదాన్‌పోచంపల్లి : మండలంలో ప్రజలంతా ప్రశాంత వాతావరణంలో న్యూ ఇయర్ జరుపుకోవాలని ఎస్ఐ భాస్కర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలో అవాంఛనీయ ఘటనలు జరుగకుండా రెండు క్యూఆర్ ఫోర్స్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు. అలాగే పట్టణ కేంద్రంతో పాటు దేశ్‌ముఖిలోని ఇంజనీరింగ్ కళాశాలలు, మండల శివారులో మొత్తం 5 చెక్‌పోస్టులను ఏర్పాటు చేశామని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలని కోరారు.

సురేష్‌రెడ్డికి ఘన నివాళి

భువనగిరిటౌన్ : సాక్షి రూరల్ రిపోర్టర్ ఎనుగు సురేష్‌రెడ్డి దశదిన కర్మను భువనగిరి పట్టణంలోని వైఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో సోమవారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి వివిధ పార్టీలకు చెందిన నాయకులు, జర్నలిస్టు సంఘాల నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు ఏనుగు చంద్రకళ, నిఖిల్‌రెడ్డి, షణ్ముకరెడ్డి, తదితరులు ఉన్నారు.

ప్రిన్సిపాల్‌పై చర్య తీసుకోవాలని వినతి

వలిగొండ : మండలంలోని లోతుకుంటలో గల ఆదర్శ పాఠశాల విద్యార్థినులపై దాడి చేసిన ప్రిన్సిపాల్ రహీమున్నీసాబేగంపై చర్య తీసుకోవాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు చింతల శివ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ హనుమంతరావుకు వినతిపత్రం అందజేశారు. ప్రిన్సిపాల్ దాడిలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయని తెలిపారు. కార్యక్రమంలో సంఘం నాయకులు లావుడియా రాజు, వేముల నాగరాజు, ఈర్ల రాహుల్, సతీష్, భావాని, శంకర్ పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడికి సన్మానం

చౌటుప్పల్ : ఇటీవల ఎన్నికైన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివచరణ్‌రెడ్డిని సోమవారం మున్సిపాలిటీకి చెందిన పలువురు యూత్ నాయకులు హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిశారు. మున్సిపాలిటీ పరిధి లింగోజిగూడెం గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షుడు తొర్పునూరి శ్రీకాంత్ ఆధ్వర్యంలో శివచరణ్‌రెడ్డిని సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు గుర్రం శ్రావణ్‌కుమార్, గట్టు సాయి సుందర్, ఆవుల రాజు, శివప్రసాద్ ఉన్నారు.

'ఇందిరమ్మ'లో భాగస్వామ్యం చేయాలి

రామన్నపేట : ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో స్థానిక విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మలను భాగస్వామ్యం చేయాలని సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కన్నెకంటి వెంకటేశ్వరాచారి, మండల అధ్యక్షుడు మారోజు అనంత చారి ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం బ్రహ్మంగారి దేవాలయ ఆవరణలో జరిగిన మండల సమావేశంలో వారు మాట్లాడారు. ఇంటి నిర్మాణంలో ఉపయోగపడే ఇనుప, తలుపులు, కిటికీల వంటి కర్ర సామగ్రి పనులను తమకు అప్పగించి చేతివృత్తి దారులను ప్రోత్సహించాలని కోరారు. సమావేశంలో నాయకులు నర్సింహాచారి, దశరథచారి, శ్రీనివాసచారి, రాఘవాచారి, శ్రవణ్‌చారి, ప్రభాకరాచారి, సాయికుమార్, లక్ష్మీపతి, నాగరాజు, రామకృష్ణ, ఉపేంద్రాచారి, వెంకటచారి పాల్గొన్నారు.

గ్రామాల్లో సమస్యలు తలెత్తకుండా చూడాలి

మోత్కూరు : గ్రామాల్లో సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక అధికారులు చూడాలని బీసీ వెనుకబడిన తరగతుల జిల్లా అభివృద్ధి అధికారి యాదయ్య అన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం గ్రామ ప్రత్యేక అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. గ్రామాల్లో తాగు నీరు, వీధి దీపాల సమస్య రాకుండా చూడాలన్నారు. సమావేశంలో ఎంపీడీఓ డి.బాలాజీ, ఎంపీఓ పైళ్ల జనార్దన్‌రెడ్డి, వ్యవసాయ అధికారి కీర్తి, ఎంఈఓ తీపిరెడ్డి గోపాల్ రెడ్డి, సీడీపీవో జ్యోష్న, ఉద్యాన వన శాఖ క్లస్టర్ ఆఫీసర్ కె.కవిత తదితరులు పాల్గొన్నారు.

ఏకకాల చెల్లింపులకు అనుమతి ఇవ్వాలి

మోత్కూరు : దీర్ఘకాలిక అప్పులు వాయిదా మీరిన సభ్యులకు ఏకకాల చెల్లింపులకు అనుమతి ఇవ్వాలని మోత్కూరు నాగార్జున రైతు సేవా సహకార సంఘం అధ్యక్షుడు పేలపూడి వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం స్థానిక కార్యాలయంలో రైతు సేవా సహకార సంఘం కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. యాసంగి సీజన్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రం సంఘం ఆవరణలో నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఇప్పటి వరకు పంట రుణములు 210 మందికి, కొత్త పంట రుణాలు రూ.1.70 కోట్లు మాఫీ అయినట్లు వివరించారు. సమావేశంలో సంఘ సీఈఓ వరలక్ష్మి, డైరెక్టర్లు గుర్రం లక్ష్మినర్సింహారెడ్డి, జిట్ట లక్ష్మయ్య, మల్లేషం, సామ పద్మారెడ్డి, మల్లయ్య పాల్గొన్నారు.

రిటైర్డ్ ఉద్యోగులకు సన్మానం

రామన్నపేట : న్యాయమైన డిమాండ్ల సాధనకు రిటైర్డ్ ఉద్యోగులు ఆందోళనలకు సిద్ధం కావాలని అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మండలకేంద్రంలో పెన్షనర్స్ డే నిర్వహించి పలువురు విశ్రాంత ఉద్యోగులను సన్మానించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గంగుల రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి గోదాసు అంజయ్య, కోశాధికారి సూర్యనారాయణ, అసోసియేట్ అధ్యక్షుడు గోవర్ధనాచారి, మల్లికార్జున్, వనం అంజయ్య, కూనూరు సుదర్శన్, సత్తయ్య, విజయలక్ష్మి, పుష్పకళ పాల్గొన్నారు.

సమగ్ర శిక్షా ఉద్యోగుల భిక్షాటన

భువనగిరిటౌన్: సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ విధానంలో ఏళ్లతరబడి పనిచేస్తున్న తమను క్రమబద్ధీకరించాలని కోరుతూ సమగ్ర శిక్షా ఉద్యోగులు ఆదివారం వినూత్నరీతిలో నిరసన తెలిపారు. కలెక్టరేట్ ఎదుట హైదరాబాద్ - వరంగల్ జాతీయ రహదారిపై భిక్షాటన చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు తమ డిమాండ్లు నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు పాండరి, తిరుపతి, నాగార్జున, సంధ్యారాణి, కవిత, మోహనాచారి, బొల్లేపల్లి స్వామి, కృష్ణ పాల్గొన్నారు

ఫిబ్రవరి 3న 'లక్ష డప్పులు, వేల గొంతులు'

భువనగిరిటౌన్: హైదరాబాద్‌లో ఫిబ్రవరి 3న జరిగే లక్ష డప్పులు, వేల గొంతులు దండోరా సాంస్కృతిక మహా ప్రదర్శనను విజయవంతం చేయాలని కార్యక్రమ చైర్మన్ ప్రజా యుద్ధ నౌక డాక్టర్ ఏపూరి సోమన్న మాదిగ పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలో మాదిగ కవులు, కళాకారులకు నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశంలో దళిత ఐక్యవేదిక చైర్మన్ భట్టు రాంచంద్రయ్య, బర్రె జహంగీర్, బండారు రవివర్ధన్, యాతకుల రాజన్న, బకారం శ్రీనివాస్,ఆంజనేయులు ఉన్నారు.